**పట్టణ ప్రాంత స్థానిక సంస్థల (యు.ఎల్.బి.ల) మౌళిక వసతులను అభివృద్ధి చేయు నిమిత్తమై వివిధ ఫండింగ్ ఏజెన్సీల నుండి నిధులను ఆశించుటకు సంబంధించిన ప్రక్రియ మరియు ఆవశ్యకతలు**

త్రాగు నీటి సరఫరా, రహదారులు, వరద నీటి కాలువలు, భూగర్భ డ్రెయినేజి, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ వంటి ప్రాథమిక మౌళిక వసతులను, మరియు కమ్యూనిటీ హాలులు, ఉద్యానవనాలు, దుకాణ సముదాయాలు, క్రీడా ప్రాంగణములు మొదలైన సామాజిక మౌళిక వసతులను కల్పించటం ద్వారా ప్రజలకు ఉత్తమ జీవన ప్రమాణాలను అందించు నిమిత్తమై ఉత్తమమైన సేవలను ప్రజలకు అందించటం అనునది ప్రతి ఒక్క అర్బన్ లోకల్ బాడీ (పట్టణ ప్రాంత స్థానిక సంస్థ) యొక్క ముఖ్యమైన బాధ్యతగా ఉంటుంది.

ప్రజల అవసరాల ప్రాతిపదికన మరియు ప్రాధాన్యతా ప్రాతిపదికన ముఖ్యమైన మౌళిక వసతులను గుర్తించి, యు.ఎల్.బి. వారు ఆయా ప్రతిపాదనలను తమ స్వంత నిధులు / భారత ప్రభుత్వము, హుడ్కో, ప్రపంచ బ్యాంక్ మొదలైన బయటి ఫండింగ్ ఏజెన్సీల సహాయముతో చేపట్టి అమలు చేయుటకు తగిన ప్రాజెక్టు నివేదికను సమర్పించవలసి ఉంటుంది.

**సవివరమైన ప్రాజెక్టు నివేదికను (డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు - డి.పి.ఆర్.) ను తయారు చేయుట**

యు.ఎల్.బి. తమ స్వంత బలంపై, ప్రాధాన్యతా క్రమంలో మౌళిక వసతుల కల్పనకు సంబంధించిన ఒక సవివరమైన ప్రాజెక్టు నివేదికను, ఇంజనీరింగ్ సిబ్బందిచే గాని లేదా అట్టి కార్యమును ఎవరేని పేరు ప్రఖ్యాతులు గల కన్సల్టెంట్‌కు అప్పగించటం ద్వారానో ఒక సాంకేతిక పద్ధతిలో తయారు చేయించవలసి ఉంటుంది. ఆర్థికంగా సాధ్యాయుతం కాగల, సముచితమైన నివేదికను తయారు చేయు నిమిత్తమై అట్టి కార్యమును టెండరు విధానమును అనుసరిస్తూ మరియు పారదర్శకమైన పద్ధతిలో కన్సల్టెంట్‌లకు అప్పగించవలసి ఉంటుంది.

*డి.పి.ఆర్. ను తయారు చేయుటకు సంబంధించి అనుసరించవలసిన కొన్ని ప్రక్రియలు:*

- యావన్మంది స్టేక్‌హోల్డర్ల సూచనలను తీసుకొంటూ ప్రాధాన్యతా రంగాన్ని గుర్తించుట.
- అప్పగించటానికి సంబంధించి టెండరు ప్రక్రియను అనుసరిస్తూ, డి.పి.ఆర్.ను రూపొందించే పనిని ఎవరేని పేరు ప్రఖ్యాతులు గల కన్సల్టెంట్‌కు అప్పగించుట.

- డి.పి.ఆర్.ను కేంద్ర ప్రజా ఆరోగ్యము, పర్యావరణము మరియు ఇంజనీరింగ్ సంస్థ (సెంట్రల్ పబ్లిక్ హెల్త్, ఎన్విరాన్‌మెంటల్ అండ్ ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్), కొత్త ఢిల్లీ (సి.పి.హెచ్.ఇ.ఇ.ఓ.) యొక్క సంబంధిత మాన్యువల్స్‌లో నిర్ధారించబడిన మార్గదర్శక సూత్రాల ప్రకారం 30 సంవత్సరాల అంచనాతో తయారు చేయవలసి ఉంటుంది.
- ప్రతి ప్రత్యామ్నాయమునకు సంబంధించి అనుకూలతలు, అననుకూలతలు, లాభ నష్టాలను బేరీజు వేసుకొంటూ అనేకమైన ప్రత్యామ్నాయాలతో సహా డి.పి.ఆర్.ను రూపొందించవలసి ఉంటుంది.
- ప్రాజెక్టుకు ఫండింగ్ ఏజెన్సీ నుండి ఆమోదము పొందు నిమిత్తమై, యు.ఎల్.బి. కి ఉన్న ఆర్థిక స్వావలంబన మరియు అంతర్గత రిటర్న్ రేటు పొందుపరచబడి ఉండాలి.
- ప్రాజెక్టు తాలూకు మౌళిక వసతుల అంగాల / భాగాల నిర్మాణమునకు సంబంధించి భూమి యొక్క ఆవశ్యకత గురించి డి.పి.ఆర్.లో పేర్కొనబడవలయును. భూమి విస్తీర్ణము, భూమి యాజమాన్యత, భూమి వినియోగము మొదలైనటువంటి భూమి యొక్క వివరములు కూడా పేర్కొనబడవలయును.
- ప్రజా ఆరోగ్యము (పి.హెచ్.) ఇంజనీరింగ్ అధికారులు ఈ ప్రతిపాదనల రూపకల్పనలో పాల్గొనవలసి ఉంటుంది.

డి.పి.ఆర్.ను సంతృప్తికరంగా రూపొందించిన అనంతరం, యు.ఎల్.బి. వారు రాష్ట్ర ప్రభుత్వము / భారత ప్రభుత్వము / ప్రపంచ బ్యాంక్ / హుడ్కో / ఏదేని ఇతర ఫండింగ్ ఏజెన్సీ (నిధులు అందించే ఏజెన్సీ) నుండి నిధులను కోరవచ్చును. ఏ ఫండింగ్ ఏజెన్సీ కూడా ఏ యు.ఎల్.బి.కి 100 శాతం ఆర్థిక గ్రాంటును మంజూరు చేయదు అన్న విషయము విదితమే.

తమ తమ మౌళికవసతులను అభివృద్ధి పరచుకొనుటలో యు.ఎల్.బి.లకు సహాయం చేసిన కొన్ని ఫండింగ్ ఏజెన్సీలను ఈ క్రింద పొందుపరచటం జరిగినది.

1. జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం.- యు.ఐ.డి.ఎస్.ఎస్.ఎం.టి.(అన్ని యు.ఎల్.బి.లు మరియు కార్పొరేషన్లు)
   - యు.ఐ. అండ్ జి (మిషన్ నగరాలు మాత్రమే)
   - ఐ.హెచ్.ఎస్.డి.పి. (అన్ని యు.ఎల్.బి.లు మరియు కార్పొరేషన్లు)
   - బి.ఎస్.యు.పి. (మిషన్ నగరాలు)

2. హుడ్కో - ఋణము (రాష్ట్ర ప్రభుత్వ ఆశ్వాసనతో)

3. ప్లాన్ గ్రాంటులు - రాష్ట్ర ప్రభుత్వ నిధులు

4. ఆర్థిక సంఘ గ్రాంటులు- (జాతీయ మరియు రాష్ట్ర)

5. ఎ.పి.మునిసిపల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు - (ప్రపంచ బ్యాంక్ ఋణము)

**నిధులను కోరటానికి సంబంధించి సాధారణ షరతులు మరియు ఆవశ్యకతలు:**

- ఫండింగ్ ఏజెన్సీ వారి యొక్క ఫండింగ్ ప్యాటర్న్ (నిధులు అందించే క్రమము) ను అంగీకరిస్తూ, ప్రతిపాదిత ప్రాజెక్టుకి సంబంధించిన **యు.ఎల్.బి. యొక్క తీర్మానము**.

- **నాన్ డూప్లికేషన్ సర్టిఫికేట్**- సంబంధిత ప్రాజెక్టు రాష్ట్ర / కేంద్ర ప్రభుత్వాలచే ప్రకటించబడిన ఏ పథకంలోనూ కూడా గతంలో ఎన్నడూ అమలుచేయబడలేదు అని పేర్కొంటూ ఒక ధృవీకరణ పత్రమును యు.ఎల్.బి. జారీ చేయవలయును.

- **భూమి లభ్యత ధృవీకరణ పత్రము**- సమ్మర్ స్టోరేజి ట్యాంక్‌లు, నీటి శుద్ధి ప్లాంటులు, ఇ.ఎల్.ఎస్.ఆర్.లు, పంపింగ్ స్టేషన్లు వంటి ప్రాజెక్టు అంగాల నిర్మాణమునకు ఆవశ్యకమయ్యే భూమి యు.ఎల్.బి. వారి స్వాధీనములో ఉండాలి

- **లైన్ శాఖల నుండి అనుమతులు**- రైల్వే శాఖ, జాతీయ రహదారుల విభాగము, రహదారులు మరియు భవనాల విభాగము, సాగు విభాగము (నీటి కేటాయింపులకు సంబంధించి) మరియు ఎ.పి. ట్రాన్స్‌కో మొదలైన ఇతర లైన్ శాఖల నుండి అనుమతులను యు.ఎల్.బి. పొంది ఉండాలి, లేదా పొందటానికి సంబంధించి ప్రక్రియను చేపట్టి ఉండాలి.
- **సంస్కరణల అమలు పరిస్థితి** - యు.ఎల్.బి.లోని వివిధ శాఖలలో ప్రతిపాదించబడిన సంస్కరణల అము పరిస్థితిని తెలియచేయవలసిన బాధ్యత యు.ఎల్.బి.కి. ఉంటుంది.

## తప్పనిసరి సంస్కరణలు మరియు ఐచ్ఛిక సంస్కరణలు

- ఫైనాన్షియల్ ఆపరేటింగ్ ప్రణాళిక - వాస్తవ వినియోగము ఆధారిత డబుల్ ఎంట్రీ అకౌంటింగ్ విధానము, ఐ.టి. అప్లికేషన్లను ఉపయోగిస్తూ ఇ-పరిపాలనను పరిచయం చేయుట, జి.ఐ.ఎస్. అప్లికేషన్ ద్వారా ఆస్తి పన్ను వసూళ్ళు మరియు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ తాలూకు పూర్తి ఖర్చుల ప్రాప్తికి 7 దినముల లోపుగా సముచితమైన యూజర్ (వినియోగ) ఛార్జీల విధింపు.

- కెపాసిటీ బిల్డింగ్ ప్లాన్ (సామర్ధ్య నిర్మాణ ప్రణాళిక) - అత్యుత్తమ సేవలందించు నిమిత్తమై సిబ్బందికి శిక్షణ ఇప్పించుట.

**ఫండింగ్ ఏజెన్సీలు సాధారణంగా అవలంబించే ఫండింగ్ విధానము/క్రమము:**

- జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం - భారత ప్రభుత్వ (గ్రాంటు) : 80 శాతం, రాష్ట్ర ప్రభుత్వ (గ్రాంటు) : 10 శాతం, యుఎల్.బి. వాటా : 10 శాతం.

- హుడ్కో - రుణము : 90 శాతం, యు.ఎల్.బి. : 10 శాతం.
- ప్రణాళిక గ్రాంటులు : రాష్ట్ర ప్రభుత్వము : 100 శాతం.
- ఆర్థిక సంస్థ (ఫైనాన్షియల్ కమీషన్ ) గ్రాంటులు : 100 శాతం.
- ఎ.పి.ఎం.డి.పి. - రుణము : 20 శాతం, రాష్ట్ర ప్రభుత్వ (గ్రాంటు): 80 శాతం, యు.ఎల్.బి. వాటా: 10 శాతం.

**ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి.తో రివాల్వింగ్ ఫండ్‌ను ఏర్పాటు చేయుట:**

**ఉద్దేశము**మౌళిక వసతుల ప్రాజెక్టులలో తదుపరి పెట్టుబడులకు ఆర్థిక ఊతం కల్పించు నిమిత్తమై నిధులు, మార్కెట్ నిధుల పరపతి కలిగి ఉండుట. మిషన్ కాలము ముగిసిన మీదట, ఇట్టి రివాల్వింగ్ ఫండ్‌ను రాష్ట్ర స్థాయి అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌కు అప్‌గ్రేడ్ చేయవచ్చును.

**ప్రక్రియ:** యు.ఎల్.బి.లకు గ్రాంటు-మరియు-రుణము అంగాలుగా భారత ప్రభుత్వము మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముచే పట్టణ ప్రాంత మౌళిక వసతుల కల్పన ప్రాజెక్టులకు సంబంధించి అందిన నిధులను పంపిణీ చేస్తుంది ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి. విడుదల కాబడిన సొమ్ములో రుణము భాగము 20 శాతంగా ఉంటుంది, దీనిని 3 సంవత్సరాల మోరటోరియంతో 15 సంవత్సరాల లోపుగా 7.5 శాతం వడ్డీతో కలిపి తిరిగి చెల్లించవలసి ఉంటుంది, ఇందుకు సంబంధించి యు.ఎల్.బి.లో ఒక ఒప్పందము కుదుర్చుకొనబడుతుంది. ఆవిధంగా తిరిగి చెల్లించబడు సొమ్ము యు.ఎల్.బి.లలో తదుపరి మౌళిక

వసతుల కల్పన పథకాలకు నిధులందించు నిమిత్తమై ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి.వద్ద ఒక రివాల్వింగ్ ఫండ్ రూపము సంతరించుకొంటుంది.

**డి.పి.ఆర్.ను ఆమోదించు ప్రక్రియ**

యు.ఎల్.బి.లచే రూపొందించబడిన డి.పి.ఆర్.లు, సమ్మతించబడిన ఫండింగ్ విధానముతో ఆమోదము నిమిత్తమై రాష్ట్ర స్థాయి నోడల్ ఏజెన్సీ (ఎస్.ఎల్.ఎన్.ఎ.) ద్వారా ఫండింగ్ ఏజెన్సీకి దాఖలు చేయబడతాయి. మంజూరు నిమిత్తమై యు.ఎల్.బి.లు సంబంధిత అప్రైజల్ ఏజెన్సీకి సాంకేతికంగా వివరించవలసి ఉంటుంది.

కేంద్ర సహాయమును పొందాలంటే, ప్రతి సంవత్సరము కూడా అన్ని తప్పనిసరి సంస్కరణలను మరియు కనీసం రెండు ఐచ్ఛిక సంస్కరణలు అమలు చేయు నిమిత్తమై యు.ఎల్.బి.లు ఎస్.ఎల్.ఎన్.ఎ.తో ఒక మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ (ఎం.ఓ.ఎ.) ను కుదుర్చుకొనవలసి ఉంటుంది.

**ప్రాజెక్టులను అమలు చేయుట**

- ఫండింగ్ ఏజెన్సీచే ప్రాజెక్టు మంజూరు చేయబడిన మీదట, అంచనా / డి.పి.ఆర్.లో ఉటంకించబడిన అన్ని అంశాలతో పరిపాలనా పరమైన ఆమోదమును జారీ చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వము.
- అధికార పరిధి కలిగిన టెక్నికల్ అథారిటీ వారు సదరు ప్రాజెక్టుకు సాంకేతిక మంజూరును జారీ చేసెదరు.
- అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి యు.ఎల్.బి./ప్రజా ఆరోగ్య విభాగము వారు టెండర్లను ఆహ్వానించి ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీలకు ఎల్.ఓ.ఎ.లు జారీ చేసెదరు.
- ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ వారు సంబంధిత కాంపిటెంట్ అథారిటీతో సదరు ఒప్పందమును పూర్తి చేయుదురు.
- అమలులో ఉన్న పని యొక్క నాణ్యతను పర్యవేక్షణ చేయు నిమిత్తమై, మూడవ పార్టీ వారైన క్వాలిటీ అష్యూరెన్స్ కన్సల్టెంట్‌లను నియమిస్తారు ఎస్.ఎల్.ఎన్.ఎ. / యు.ఎల్.బి.
- టి.పి.క్యూ.ఎ. (మూడవ పార్టీ క్వాలిటీ అష్యూరెన్స్ కన్సల్టెంట్స్) / శాఖాపరమైన నాణ్యతా విభాగము వారిచే దాఖలు చేయబడు నివేదికల ఆధారంగా, చేసిన పని పరిమాణమునకు గాను ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి., లిమిటెడ్, హైదరాబాద్ వారు నిధులను విడుదల చేసెదరు.